నేటి దినపత్రిక
# సూర్య
తూర్పు గోదావరి
శుక్రవారం,20 ఏప్రిల్ 2018 8పేజీలు

## ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు



కాకినాడ, మేజర్‌న్యూస్ : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు వి.మూర్తి సిద్ధాంత వ్యాసం "ఎకనామిక్-ఎన్విరాన్‌మెంటల్లీ కాంప్రమైజ్డ్ ఆపరేషన్ ఆఫ్ పిక్స్‌డ్/కాస్కేడెడ్ హైడ్రోథర్మల్ పవర్ సిస్టం యూజింగ్ ఆర్టిఫిషియల్ బిఈఈ కాలనీ ఆల్గోరిథమ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. వి.మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని చిత్తూరు జిల్లా తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.పి.సంగమేశ్వరరాజు, తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వెల్‌టెక్ డా.ఆర్.ఆర్&డా.ఎస్.ఆర్. టెక్నికల్ యూనివర్శిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా.జోసఫ్ హెన్రీ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం వి.మూర్తి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈఈఈ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.